క్లుప్తంగా

ఎస్సై ఉద్యోగానికి కె.జగ్గవరం యువతి ఎంపిక

టి.నరసాపురం: మండలంలోని కె.జగ్గవరం గ్రామానికి చెందిన పరసా రాధిక ఎస్సై ఉద్యోగానికి ఎంపికైంది. పేద కుటుంబానికి చెందిన ఈమె బీటెక్ చదివింది. ఇటీవల ఎస్సై ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోగా, ఫలితాల్లో ఎస్సైగా ఎంపికైనట్లు కుటుంబీకులు తెలిపారు. రాధికను కేతవరం గ్రామ సర్పంచ్ తడికలపూడి శివ మాధవి కిషోర్, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో కళ్లజోళ్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్కవరంలో కళ్లజోళ్లు పంపిణీ చేశారు. అనంతరం కోవిడ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గెల్లా వెంకట రమణ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మ గురునాధరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బడి దుర్గారావు, నాయకులు దల్లి నాగేశ్వరరావు, చిట్టిబొమ్మ శివరామకృష్ణ, కంభపు ప్రసాద్, మల్లెల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు. అలాగే శ్రీనివాసపురంలో కూడా సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పోల్నాటి రాజా చేతుల మీదుగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. డాక్టర్ దిలీప్ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో ప్రకాశం విద్యార్థుల ప్రతిభ

కొయ్యలగూడెం: ఫుట్‌బాల్ పోటీల్లో ప్రకాశం కళాశాలకు చెందిన విద్యార్థుల బృందం విజేతగా నిలిచిందని కరస్పాండెంట్ వి.జనార్దన్ శుక్రవారం పేర్కొన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్థాయి ఫుట్ బాల్ సెలక్షన్స్ 21వ తేదీ ఏలూరు జిల్లా గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో నిర్వహించారన్నారు. ఇంటర్ యూనివర్సిటీ సెలెక్షన్స్‌లో భాగంగా ప్రకాశం డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కోటిపల్లి రాజేష్, నవిరి అరుణ్‌కుమార్, తమ్మినేటి వరప్రసాద్, దారం పవన్ కుమార్, చెన్నైలో జరిగే ఇంటర్ యూనివర్సిటీల పోటీలకు అర్హత సాధించారన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ హనుమాన్, కళాశాల స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ ఎం.ప్రసాద్, అధ్యాపకులు, తదితరులు అభినందించారు.

వైఎస్సార్ సీపీ నాయకురాలు సాయిబాల పద్మకు సత్కారం

జంగారెడ్డిగూడెం: పట్టణానికి చెందిన వందనపు సాయి బాల పద్మను మరోసారి వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పదవి వరించింది. ఈ సందర్భంగా స్థానిక వర్తక వాణిజ్యవేత్తలు సాయి బాల పద్మ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘ అధ్యక్షుడు ఉప్పల రవికుమార్, కార్యదర్శి కొల్లేపుర శ్రీఆనంద్, కోశాధికారి మాతురాజాతో పాటు వివిధ వర్తక సంఘాల ప్రతినిధులు ఏలూరి ఫణి కుమార్, కర్పూరం జనార్దన్, దూబగుంట్ల బాపిరాజు, సొలస శ్రీనివాస్, కొనకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

టి.నరసాపురం: మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మధ్యాహ్నపువారిగూడెం ఎంపీటీసీ ఆళ్ళ ఈశ్వరి అన్నారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. 90 రోజుల పాటు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు మండల తపన సేవా ప్రతినిధి శ్యాంసుందర్ తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్నపు నాగార్జున, వరికుట్టి సత్యనారాయణ, తమ్మిశెట్టి వెంకట రామారావు, రెబ్బ లక్ష్మణరావు, ఆళ్ళ బాలాజీ, మాదాసు రామారావు, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి ఆర్థికసాయం అందజేత

కొయ్యలగూడెం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తికి బయనగూడెం గ్రామానికి చెందిన నాటకశాల వెంకటరాజు 1,50,000 ఆర్థిక సాయం అందజేశారు. తప్పెట్ల శ్రీనివాస్ అనే వ్యక్తి కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. తలకు సంబంధించి శస్త్ర చికిత్స చేయాల్సి ఉండగా, విషయం తెలుసుకున్న వెంకటరాజు శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ ఎస్ఆర్ఆర్ నరసింహరాజు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో రామానుజన్ జయంతి వేడుకలు

చింతలపూడి: మండలంలోని శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిపారు. రామానుజన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర సాధన ద్వారా రామానుజన్ నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె నరేంద్ర కుమార్, గణిత శాస్త్ర అధ్యాపకులు డి దేవానంద్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి బేబీ సాంధ్యశ్రీ, సయ్యద్ మీర్ హాసిం, డాక్టర్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

గిరిజన ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: గిరిజన ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. స్థానిక శివాలయం అడ్డ రోడ్డు నుంచి దొరమామిడి మీదుగా అంకన్నగూడెం వరకు సుమారు రూ.7 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణం పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో గిరిజన ప్రాంతంలో రోడ్డు నిర్మాణాలు జరిగాయని అన్నారు. టీడీపీ పాలనలో పూర్తిగా రోడ్డు పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని తెలిపారు. పాడైన రోడ్లకు కూడా కనీస మరమ్మతు పనులు చేయించలేదని విమర్శించారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం రోడ్డు పనులకు కృషి చేస్తున్నామని చెప్పారు. 15 రోజుల్లో పనులను పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, ఎంపీటీసీ తెల్లం రమణ, సర్పంచ్ ఉయికే బొజ్జి, ఎంపీటీసీ గాలి దుర్గారావు, నాయకులు ధినేష్ నక్కా శివాజీ, తెల్లం చిన్నారావు, కారం దుర్గారావు, కణితి దుర్గారావు, ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.


దొరమామిడిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ఏజెన్సీలో హైవే రోడ్డు నిర్మాణానికి సర్వే

బుట్టాయగూడెం: ఏజెన్సీ ప్రాంతంలోని జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మీదుగా పోలవరం మండలాలను కలుపుతూ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ఎన్‌హెచ్ అధికారులు శుక్రవారం బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో సర్వే చేపట్టారు. తెలంగాణ నుంచి ఆంధ్రా మధ్య దూరాన్ని తగ్గించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 4 లైన్ల రహదారి విస్తరించి ఏజెన్సీ ప్రాంతం మీదుగా కనెక్టింగ్ పెంచే జాతీయ రహదారి పనులు చేపట్టేలా సర్వేలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి బుట్టాయగూడెం మండలంలోని రెడ్డిగణపవరం, బుట్టాయగూడెం, పోలవరం మండలంలోని ఎల్ఎన్‌డీ పేటలో 3 బైపాస్ రోడ్డు నిర్మాణాలు కూడా చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి భూసేకరణను కూడా చేస్తున్నట్లు ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు. 40.42 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్ 365 బీబీ రెండో ప్యాకేజీ పనులకు సంబంధించి రూ.367.67 కోట్లు నిధులు మంజూరు కావడంతో రహదారి పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నారు. అయితే జనవరి నెలాఖరులోగా పనులను ప్రారంభించే అవకాశం ఉందని ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు.


సర్వే చేస్తున్న ఎన్‌హెచ్ అధికారులు

డైస్ సెంటర్‌లో రెటినోపతి చికిత్స


జంగారెడ్డిగూడెం ఆస్పత్రిలో వైద్యులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: బరువు తక్కువగా పుట్టిన పిల్లలు, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు కంటి సంబంధిత సమస్యలపై చికిత్స అందిస్తున్నట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డైస్)లో శుక్రవారం వైద్యులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బరువు తక్కువగా పుట్టిన పిల్లలు, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు అవయవాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందవన్నారు. ఈ క్రమంలో కంటికి సంబంధించి పూర్తిస్థాయిలో రెటినా అభివృద్ధి చెందదని, అటువంటి చిన్నారులు దృష్టి సంబంధిత సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమస్యల నుంచి చిన్నారులకు విముక్తి కల్పించే ఉద్దేశ్యంతో స్థానిక డైస్ సెంటర్‌లో రాజమండ్రి గౌతమి నేత్రాలయ సౌజన్యంతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం డైస్ సెంటర్‌లో రెటినోపతి చికిత్స కేంద్రాన్ని ప్రారంభించామని, వైద్యులు, సిబ్బంది, డైస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ సల్మా, డాక్టర్ వంశీ, డైస్ సిబ్బంది, గౌతమి నేత్రాలయ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

కొయ్యలగూడెం: మండల అభివృద్ధిలో రోటరీ క్లబ్ కీలక పాత్ర పోషిస్తుందని రోటరీ క్లబ్ గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. గవర్నర్ పర్యటనలో భాగంగా ఆయన కొయ్యలగూడెంలోని పలు అభివృద్ధి ప్రారంభోత్సవ సన్మాన అభినందన కార్యక్రమాలు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథ శర్మ, గొలిశెట్టి వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. హిందూ శ్మశాన వాటికలో దాతల సహకారంతో లక్ష రూపాయలతో నూతనంగా నిర్మించిన షెడ్డును ఆయన ప్రారంభించారు. క్లబ్ సౌజన్యంతో సుమారు 30 లక్షల రూపాయలు విధులతో కంకర కోనేరు చెరువుకి నలువైపులా వాకర్స్ ట్రాక్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం రోడ్‌లో గల రోటరీ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రేపల్లెవాడలో ఉన్న రోటరీ ఫంక్షన్ హాల్‌లో క్లబ్ అసెంబ్లీ నిర్వహించినారు. ఈ సందర్భంగా స్పందన చైర్మన్ బలుసు నాగేశ్వరరావు, ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు, ఆనందం సుబ్బారావు, పీహెచ్‌సీ స్టాఫ్ నర్స్ జ్యోతి, పోస్టుమన్ నల్లూరి కృష్ణ, వడ్రంగి ఉదయ భాస్కర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చోడిపిండి సుబ్రహ్మణ్యం, ఎస్‌కే అమీర్ భాష, జి.రామ్మోహనరావు, మాజేటి అప్పలరాజు, మాదేటి సత్యనారాయణ, తోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


హిందూ శ్మశాన వాటికలో నూతనంగా నిర్మించిన షెడ్డును ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ గవర్నర్

సమగ్ర ఓటర్ల జాబితాకు కృషి

బుట్టాయగూడెం: ఓటర్ల తుది జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా సమగ్రంగా రూపొందించేలా కృషి చేస్తున్నామని జంగారెడ్డిగూడెం ఆర్‌డీఓ అద్దయ్య తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం గుర్తింపు పొందిన పార్టీల నాయకులతో ఓటర్ లిస్టులపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ పబ్లికేషన్ తర్వాత నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో 1,8457 క్లైయిమ్స్ వచ్చినట్లు తెలిపారు. వీటిలో ఫారం 6కు సంబంధించి 9,619, ఫారం 7 4,489, ఫారం 8 4,349 చొప్పున మొత్తం 1,8457 క్లైయిమ్స్ వచ్చాయని ఆర్‌డీఓ తెలిపారు. అలాగే వీటిలో 1,7245 ఓటర్ లిస్ట్‌లో ఇంక్లూడ్ అయినట్లు తెలిపారు. 448 రిజక్ట్ అయినట్లు చెప్పారు. అలాగే 700 వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా సమగ్రంగా ఓటర్ లిస్ట్ తయారు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. జనవరి 5వ తేదీకి సమగ్రమైన ఓటర్ లిస్ట్‌లు తయారవుతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.శారాశాంతి, బి.సుమతి, నాగమణి, డీఎల్ ప్రమద్వర, డిప్యూటీ తహసీల్దార్ రామానందం తదితరులు పాల్గొన్నారు.


సమావేశం నిర్వహిస్తున్న ఆర్‌డీఓ అద్దయ్య

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం

జంగారెడ్డిగూడెం: ఆడుదాం ఆంధ్రను నూరుశాతం విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జిలు అన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు సైతం భవిష్యత్తుకు మార్గదర్శకాలు అవుతున్న ఇటీవల కాలంలో క్రీడలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపుతోందన్నారు. క్రీడలు మానసిక, శారీరిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసంగా ఉంచేలా చేస్తాయన్నారు. విద్యార్థులు విద్యలో రాణించేందుకు క్రీడలు సైతం ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, డీఎల్‌డీవో ఎం.రాజు, కమీషనర్ పి.భవానీ ప్రసాద్, తహసీల్దార్ కె.స్లీవజోజి, ఎంపీడీవో ప్రసాద్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి

జంగారెడ్డిగూడెం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు బి.రాముడు, జి.రాములు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు రామానుజన్ జీవిత విశేషాలను వివరించారు. పాఠశాల విద్యార్థులు 39 గణిత నమూనాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు లోవాకుమారి, ఫస్ట్ అసిస్టెంట్ ఎం.విజయప్రకాష్, గణిత ఉపాధ్యాయులు విజయ ప్రకాష్, ఎంఏ నబి, ఉషశ్రీ, జోత్స్న చిరంజీవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెంలో నివాళులర్పిస్తున్న ఎంఈవోలు

జాతీయ గణిత దినోత్సవం

టి.నరసాపురం: స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథి, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం లింగస్వామి మాట్లాడుతూ మహామేధావి రామానుజన్ అన్నారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ హరికృష్ణ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అరుణ, మహాలక్ష్మి, వరలక్ష్మి, రమ్యశ్రీ, మౌనిక, ఎస్తేర్ రాణి పాల్గొన్నారు.

రావికంపాడు హైస్కూల్‌లో..

కామవరపుకోట: మండలంలోని రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడి భీమరాజు అధ్యక్షతన, స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు అధ్యక్షతన, జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ సతీష్ కుమార్, జి.సుజాత, శారద, కళాశాల అధ్యాపకులు జి.రామ్మోహన్, ఎం.ఉషారాణి, కె.ఇంద్ర కుమారి, ధరావత్ మల్లేష్, బి.రాజు పాల్గొన్నారు.

శ్రీవారికి భక్తుల నీరాజనాలు

ద్వారకాతిరుమల: భక్తులు తమ ఇంటి ముంగిటకు వచ్చిన శ్రీవారికి పూజాధికాలు నిర్వహించి, నీరాజనాలు సమర్పించారు. చినవెంకన్న దివ్య క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం జరిగిన తిరువీధిసేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయంలో స్వామి, అమ్మవార్లు, గోదాదేవి ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణలు, గజ, అశ్వ సేవల నడుమ తిరువీధిసేవను కన్నులపండువగా నిర్వహించారు. ఆ తరువాత ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో శ్రీవారికి, అమ్మవార్లకు విశేష పూజలు చేసి, హారతులిచ్చిన అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.


శ్రీవారు, అమ్మవార్లు, గోదాదేవికి నీరాజనాలు సమర్పిస్తున్న భక్తులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

పోలవరం రూరల్: మండల పరిషత్ సమావేశానికి అధికారులంతా హాజరయ్యేలా చూడాలని ఎంపీడీవో జి.శ్రీనుకు ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి సూచించారు. పోలవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఎంపీపీ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పుడు సత్వర పరిష్కారానికి కృషిచేయాలన్నారు. పోలవరం గ్రామంలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని కొయ్యలగూడెం తరలించడం వల్ల మండలంలో ఐసీడీఎస్ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎల్ఎన్‌డీపేట రిజర్వాయర్ నుంచి నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు పోలవరం మండలానికి కూడా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాన్స్‌కో, ఐకేపీ, ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్ సంబంధిత శాఖల అధికారులు తాము చేపట్టే అభివృద్ధి పనులను వివరించారు. పోలవరం ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వసతులు సమకూరాయని, ఆపరేషన్‌లు కూడా నిర్వహించడం జరుగుతుందని, అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని వైద్యాధికారి పి.రేణుక తెలిపారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు


అశ్వ వాహనం


వేంకటేశ్వర స్వామివారి నృత్య రూపకం


కేరళ డప్పు వాయిద్యాలు

ద్వారకాతిరుమల: చినవెంకన్న క్షేత్రంలో స్వామివారి గిరి ప్రదక్షిణోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, నృత్య రూపకాలు, విచిత్ర వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గజ, అశ్వ, వృషభ సేవలు నడుమ జరిగిన ఈ వేడుక కన్నులపండువైంది.

ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి

జంగారెడ్డిగూడెం: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకుని మంచి స్థానంలో స్థిరపడాలని జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ సూచించారు. జంగారెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సాధించే తత్వం విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. విద్యకు పేదరికం అడ్డు కాదని గొప్పవారెందరో చాటారని, కావున విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ దివ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీపై శిక్షణ

కొయ్యలగూడెం: రేషన్ బియ్యం లబ్ధిదారులకు సరఫరా విషయంలో ప్రభుత్వం మరింత పారదర్శకంగా వ్యవహరించనున్నదని, అందు కోసం సంబంధిత అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ పాశం నాగమణి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఓలు, వలంటీర్లు, ఎండీయూ వాహనం, పీడీఎస్ రైస్ డిస్ట్రిబ్యూషన్ అంశంపై సూచనలు చేశారు. ప్రతి వలంటీరు తన క్లస్టర్ పరిధిలో ఎండీయూ వాహనం వచ్చి రేషన్ డిస్ట్రిబ్యూషన్ చేసే లొకేషన్స్ క్యాప్చర్ చేసే విధానాన్ని వివరించారు. సరఫరా విషయంలో సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన నిబంధనలను తెలియజేశారు.

బర్త్ వెయిటింగ్ రూమ్ ఏర్పాటుకు కృషి

బుట్టాయగూడెం: గిరిజన ప్రాంతంలో ప్రసవం కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు సౌకర్యంగా ఉండేలా బర్త్ వెయిటింగ్ రూమ్ (గర్భిణులు వేచి ఉండే గది) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని కేఆర్ పురం గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కేవీఎస్ఎన్ కుమార్ తెలిపారు. హాస్పిటల్ బర్త్ వెయిటింగ్ రూమ్ ఏర్పాటుకు సంబంధించిన స్థల పరిశీలన శుక్రవారం ఆయన చేశారు. ఈ సందర్భంగా బుట్టాయగూడెం పాత సచివాలయ భవనాన్ని సందర్శించి వెయిటింగ్ రూమ్ ఏర్పాటుకు అనువైనదా కాదా అని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పీఓ సూర్యతేజ ఆదేశాల మేరకు బుట్టాయగూడెంలో ఆరు పడకలతో హాస్పిటల్ వెయింటింగ్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే స్థల పరిశీలన చేస్తున్నామని తెలిపారు. డీఈ జొనాతన్, డీసీసీ అధికారులు పాల్గొన్నారు.

నూకాలమ్మకు వెండి సమర్పణ

జంగారెడ్డిగూడెం: పట్టణ ఇలవేల్పు శ్రీ చక్ర సహిత నూకాలమ్మ శుక్రవారం విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ గంగుల సుబ్బారావు, సీతామహాలక్ష్మి దంపతులు 5 తులాల వెండి, చిటికెల చెల్లాయమ్మ 6 తులాల వెండి, మన్యం బ్రహ్మయ్య పుణ్యవతి దంపతులు 5 తులాల వెండి, నాపరాళ్ళ భాను, శ్రీను కృష్ణ కుటుంబసభ్యులు వెండి చీర తయారీకి 20 తులాల వెండిని అమ్మవారికి సమర్పించినట్లు తెలిపారు.